మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 61 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada




# క్యాబినెట్ భేటీకి ఈసీ గ్రీన్ సిగ్నల్

**ఈసీ అనుమతి రాకపోవడంతో నిన్న వాయిదా పడిన క్యాబినెట్ భేటీ**

**నేడు షరతులతో కూడిన అనుమతి ఇచ్చిన ఈసీ**

**జూన్ 4 లోపు చేయాల్సిన అంశాలపైనే చర్చించాలని స్పష్టీకరణ**



హైదరాబాద్, (ప్రజా మంటలు): రాష్ట్ర క్యాబినెట్ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. దీంతో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సమావేశాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన సూచనలు చేసింది. జూన్ 4వ తేదీ వరకు వేచి చూసే అవకాశం లేని అత్యవసర అంశాలపై మాత్రమే చర్చించి, నిర్ణయాలు తీసుకోవచ్చని పేర్కొన్నది. హైదరాబాద్ ఉమ్మడి రాజధాని, రైతు రుణమాఫీ అంశాలను ఎన్నికల కోడ్ ముగిసే వరకు వాయిదా వేయాలని ఆదేశించింది. ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన అధికారులెవరినీ క్యాబినెట్ సమావేశానికి పిలువొద్దని సూచించింది. ఈ నేపథ్యంలో క్యాబినెట్‌లో ధాన్యం కొనుగోళ్లు, వానకాలం పంటల ప్రణాళిక, తెలంగాణ ఆవిర్భావ వేడుకల నిర్వహణ, జూన్ నుంచి విద్యాసంస్థలు తెరిచేందుకు ప్రణాళిక వంటి అంశాలకే పరిమితం అయ్యే అవకాశమున్నది.సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ క్యాబినెట్ సమావేశం నిన్న సాయంత్రం జరగాల్సి ఉండగా, ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో వాయిదా పడింది. అయితే, ఎట్టకేలకు ఈసీ నుంచి ఇవాళ అనుమతి రావడంతో రాష్ట్ర క్యాబినెట్ భేటీకి మార్గం సుగమమైంది. ఈసీ నుంచి అనుమతి రాకపోతే, మంత్రి వర్గ సహచరులతో కలిసి ఢిల్లీ వెళ్లి అనుమతి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి భావించారు. ఆ అవసరం లేకుండానే కేంద్ర ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. అయితే, తెలంగాణ క్యాబినెట్ భేటీకి కొన్ని షరతులు విధించింది. జూన్ 4వ తేదీ లోపు నిర్వర్తించాల్సిన అత్యవసర పనులపై మాత్రమే ఈ సమావేశంలో చర్చించాలని ఈసీ స్పష్టం చేసింది. ఉమ్మడి రాజధాని, రైతు రుణమాఫీ వంటి విషయాలను ఈ సమావేశంలో చర్చించరాదని తేల్చిచెప్పింది. ఈసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో, తెలంగాణ మంత్రి వర్గ సమావేశానికి ఏర్పాట్లు జరుగుతున్నట్టు తెలుస్తోంది.



# దేశంలో ఐదో విడత సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం

**దేశంలో ఈసారి 7 దశల్లో సార్వత్రిక ఎన్నికలు**

**ఇప్పటివరకు 4 దశల్లో 379 లోక్ సభ స్థానాలకు పోలింగ్ పూర్తి**

**మే 20న ఐదో విడత, మే 25న ఆరో విడత, జూన్ 1న ఏడో దశ పోలింగ్**




న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): దేశంలో ఈసారి సార్వత్రిక ఎన్నికలు మొత్తం 7 దశల్లో నిర్వహిస్తుండగా, ఇప్పటివరకు నాలుగు దశల పోలింగ్ పూర్తయింది. ఇటీవలే మే 13న నాలుగో దశ పోలింగ్ జరిగింది. ఇక, రేపు (మే 20) దేశంలో ఐదో దశ పోలింగ్ నిర్వహించనున్నారు. అందుకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఐదో విడతలో భాగంగా 6 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 49 లోక్ సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఉత్తరప్రదేశ్ లో 14, మహారాష్ట్రలో 13, పశ్చిమ బెంగాల్ లో 7, బీహార్ లో 5, ఒడిశాలో 5, ఝార?ండ్ లో 3, జమ్మూకశ్మీర్ లో 1, లడఖ్ లో 1 లోక్ సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఐదో విడత బరిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు కేంద్రమంత్రులు స్మృతి ఇరానీ, రాజ్ నాథ్ సింగ్, పియూష్ గోయల్, బీజేపీ అధికార రాజీవ్ ప్రతాప్ రూడీ, లోక్ జనశక్తి అధినేత చిరాగ్ పాశ్వాన్, ఒమర్ అబ్దుల్లా తదితర ప్రముఖులు పోటీ చేస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన 4 దశల పోలింగ్ తో 379 లోక్ సభ స్థానాలకు పోలింగ్ పూర్తయింది. ఈ నెల 25న ఆరో దశ, జూన్ 1న ఏడో విడత పోలింగ్ తో దేశంలో పోలింగ్ ప్రక్రియ ముగుస్తుంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపడతారు.


# నైరుతి రుతుపవనాల కదలికలపై అప్ డేట్ ఇచ్చిన ఐఎండీ

**భారత్ లో నైరుతి రుతుపవనాలతో అత్యధిక వర్షపాతం**

**ఈసారి సకాలంలోనే రుతుపవనాలు వస్తాయంటున్న ఐఎండీ**

**మాల్దీవులు, కొమోరిన్ ప్రాంతంలో రుతుపవనాలు విస్తరిస్తున్నాయని వెల్లడి**

**దక్షిణ బంగాళాఖాతంలోనూ ప్రవేశించాయని వివరణ**



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): మరికొన్ని రోజుల్లో నైరుతి రుతుపవనాలు భారత్ ప్రధాన భూభాగంలోకి ప్రవేశించనున్నాయి. దేశంలో అత్యధిక వర్షపాతం అందించే ఈ రుతుపవనాల కదలికలపై భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) తాజా సమాచారం వెలువరించింది. నైరుతి రుతుపవనాలు ప్రస్తుతం మాల్దీవులు, కొమోరిన్ ప్రాంతంలోని కొన్ని భాగాల్లో విస్తరించాయని, దక్షిణ బంగాళాఖాతం, నికోబార్ దీవులు, దక్షిణ అండమాన్ సముద్రంలోనూ ప్రవేశించాయని ఐఎండీ వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు ముందుకు కదలడానికి అనుకూల పరిస్థితులు నెలకొని ఉన్నాయని వివరించింది. ఇక, మే 22న నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని, ఇది వాయవ్య దిశగా పయనించి మే 24 నాటికి మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారుతుందని ఐఎండీ పేర్కొంది.

# కాంగ్రెస్, దాని మిత్రపక్షాల సీఎంలకు ఇదే నా సవాల్: ప్రధాని మోదీ



**ఉత్తరాది రాష్ట్రాల్లో మోదీ ఎన్నికల ప్రచారం**

**రాహుల్ గాంధీ భాష మావోయిస్టుల భాషలా ఉందని విమర్శలు**

**కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాల్లో పెట్టుబడులు రావడంలేదని వెల్లడి**

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ యువరాజు రాహుల్ గాంధీ వాడే భాష మావోయిస్టుల భాషలా ఉందని అన్నారు. దేశంలో కాంగ్రెస్, వారి మిత్ర పక్షాలు పాలిస్తున్న చోట పెట్టుబడులు రావడంలేదని విమర్శించారు. "కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎక్కడ ప్రభుత్వాలు ఏర్పాటు చేసినా కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ వంటి రాష్ట్రాల్లోని సీఎంలకు ఈ సందర్భంగా సవాల్ విసురుతున్నా... మీ రాష్ట్రాలకు పెట్టుబడులు వస్తున్నాయా? ఇది నా రాజకీయ ప్రకటన కాదు... ఇది నా ఎన్నికల ప్రకటన కాదు... ఇదే విషయాన్ని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులను తటస్థ మీడియా కూడా నిలదీయాలి" అని మోదీ పేర్కొన్నారు. జూన్ 4 తర్వాత బీజేపీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అవినీతిపరులు జీవితాంతం జైలులోనే గడపాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ, జేఎంఎంకు అభివృద్ధి గురించి ఏమీ తెలియదని అన్నారు. "వారి యువరాజు రాహుల్ పరిశ్రమలను, వ్యాపారవేత్తలను, పెట్టుబడులను వ్యతిరేకిస్తూనే ఉన్నారు. ఇలా చేస్తే ఏ వ్యాపారవేత్త వెళ్లి కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతాడు? ఆ రాష్ట్రాల యువత భవిష్యత్ ఏమవుతుంది? నా వద్దకు వచ్చే పెట్టుబడిదారులందరూ తాము ఆ రాష్ట్రాలకు వెళ్లబోమని చెబుతున్నారు. ఎందుకంటే తమకు వ్యతిరేకంగా ఉన్న భావజాలంతో ఆ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని, తమను దూషిస్తారని వారు నాతో చెప్పారు. యువరాజే అలాంటి ఆలోచనలతో ఉంటే మిత్రపక్షాలు కూడా అదే తరహా ఆలోచనలతో ఉంటాయని పెట్టుబడిదారులు అనుకుంటారు" అంటూ మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఒకటికి 50 సార్లు ఆలోచించే పరిస్థితి నెలకొందని అన్నారు.

# టెట్ పరీక్షలు... అన్ని ఏర్పాట్లు పూర్తి

**మే 20 నుంచి జూన్ 2 వరకు తెలంగాణలో టెట్**

**రోజుకు రెండు సెషన్ల చొప్పున టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్**

**రాష్ట్రవ్యాప్తంగా 80 కేంద్రాల్లో టెట్ పరీక్షలు**

**ఈ ఏడాది టెట్ కు 2.86 లక్షల మంది దరఖాస్తు**

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా 80 పరీక్ష కేంద్రాల్లో టెట్ నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలు సోమవారం (మే 20) నుంచి జూన్ 2వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి.


ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు ఒక సెషన్... మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు రెండో సెషన్ నిర్వహించనున్నారు. ఈ మేరకు టెట్ కన్వీనర్ వెల్లడించారు.

టెట్ కు ఈసారి మొత్తం 2.86 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పేపర్-1కి 99,958 మంది దరఖాస్తు చేసుకోగా, పేపర్-2కి 1,86,428 మంది దరఖాస్తు చేసుకున్నారు. తొలిసారిగా టెట్ పరీక్షలను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహిస్తున్నారు.

టెట్ కు హాజరయ్యే అభ్యర్థులకు బయోమెట్రిక్ విధానం అమలు చేయనున్నారు. పరీక్ష ప్రారంభమయ్యే నిర్ణీత సమయం కంటే 15 నిమిషాల ముందే పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారు. అందుకే అభ్యర్థులు ముందుగానే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలి.




## ప్రజా నాడి




# ఆర్ ఎస్ ఎస్ అవసరం బిజేపి కి లేదా ?

**ఎన్నికల్లో బిజేపి స్వంత బలంతోనే నెగ్గుతుందా?**

**బిజేపితో ఆర్ ఎస్ ఎస్ నాయకుల ఎడమొగం పెడమొగం నిజమేనా ?**

**మోహన్ భాగవత్ తో మోడికి సరిపడడం లేదా?**

ప్రధాని నరంద్ర మోడి అధికారం చేపట్టినప్పటి నుండి, ఆర్ ఎస్ ఎస్ నాయకత్వం తో సయోధ్య లేదనే వార్తలు ర=చాలా రోజుల నుండే వస్తున్నాయి. గతంలో లా ఆర్ ఎస్ ఎస్ సిద్ధాంతలకు వ్యతిరేకంగా ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తుందనే ప్రచారం ఉంది. ముఖ్యంగా, స్వదేశీ వస్తువుల వాడకం, విదేశీ వస్తువుల దిగుమతుల తగ్గింపు, కార్పొరేట్ శకతూయల్ అరికట్టాలనే ఆలోచనలకు వ్యతిరేకంగా ప్రధాని మోడి వ్యవహరిస్తున్నాడాని ఆర్ ఎస్ ఎస్ నాయకత్వం భావిస్తున్నట్లు, ఎన్నికల్లో పూర్తి స్థాయిలో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు, ప్రచారకులు పాల్గొనడం లేదని, హిందీ భాష రాష్ట్రాలలో కార్యకర్తలలో అసంతృప్తి ఉందనే ప్రహకారం జోరుగా జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే బిజేపి జాతీయ అధ్యక్షులు జయప్రకాష్ నడ్డా "ఇండియన్ ఎక్స్ ప్రెస్ " కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెలిబుచ్చిన అభిప్రాయాలు ఈ ప్రచారానికి బలం ఇస్తుంది. దీనిపై ఇప్పటి వరకు బిజేపి కానీ, ఆర్ ఎస్ ఎస్ కానీ ఎలాంటి ప్రకటనలు చేయలేదు.




పూర్తి విశ్లేషణ 2వ పేజీలో..

# తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు..

## పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**బలహీనపడిన ఉపరితల ఆవర్తనం**

**మూడ్రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు**

**40 కి.మీ వేగంతో ఈదురుగాలులు**



ఛత్తీస్ గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు కొనసాగిన ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల మూడ్రోజుల్లో తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వివరించింది. నేడు కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని, అదే సమయంలో గరిష్ఠంగా 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. భద్రాద్రి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, నల్గొండ, ములుగు, పెద్దపల్లి, ఖమ్మం, మంచిర్యాల, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, యాదాద్రి, మహబూబాబాద్, నల్గొండ, జోగులాంబ గద్వాల్, హనుమకొండ, వరంగల్, వనపర్తి, నారాయణపేట, జనగామ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# నాంపల్లిలో పూర్తికావొచ్చిన మల్టీ లెవల్ కార్ పార్కింగ్ పనులు.. కేటీఆర్ ట్వీట్

**బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తికావొచ్చిందని హర్షం - అర ఎకరం స్థలంలో పదిహేను అంతస్తులలో నిర్మాణం- మరిన్ని ఎంఎల్ సీపీలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచన**



హైదరాబాద్ లో పార్కింగ్ సమస్యకు పరిష్కారంగా గత ప్రభుత్వం తలపెట్టిన ఆటోమేటెడ్, కంప్యూటరైజ్డ్ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ (ఎంఎల్ సీపీ) కాంప్లెక్స్ నిర్మాణం దాదాపు పూర్తికావొచ్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు కాస్త ఆలస్యంగా పూర్తయిందని వివరించారు. ఎట్టకేలకు నాంపల్లిలో మల్టీ లెవల్ పార్కింగ్ అందుబాటులోకి రానుందని చెప్పారు. దీనిపై హర్షం వ్యక్తం చేసిన మాజీ మంత్రి కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మరింత ముందుకు తీసుకెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఎంఎల్ సీపీలను నిర్మించాలని సూచించారు. ఈ ప్రాజెక్టును 2016-17 ఆర్థిక సంవత్సరంలో పీపీపీ విధానంలో రూ.80 కోట్ల వ్యయంతో మొదలుపెట్టామని కేటీఆర్ తెలిపారు. నాంపల్లి మెట్రో రైల్ స్టేషన్ సమీపంలోని హెచ్ఎంఆర్ కు చెందిన అర ఎకరం స్థలంలో 15 అంతస్తులలో నిర్మాణ పనులు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. బిల్డింగ్ నిర్మాణ ఫోటోలను షేర్ చేస్తూ.. కాస్త ఆలస్యమైనప్పటికీ నిర్మాణం పూర్తికావడం సంతోషం కలిగిస్తోందని చెప్పారు. సిటీలో కీలకమైన జంక్షన్లు, మెట్రో స్టేషన్లు, వాణిజ్య కేంద్రాలలో మరిన్ని ఎంఎల్ సీపీలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. కాగా, ఈ భవనంలో 10 అంతస్తులు వాహనాల పార్కింగ్ కు మిగతా ఐదు అంతస్తులలో కమర్షియల్ షాపులు, రెండు స్క్రీన్ లతో కూడిన థియేటర్ కూడా నిర్మిస్తున్నారు.

# బిజేపికి ఆర్ ఎస్ ఎస్ సహాయం అవసరం లేదా ?

**బిజేపి తో ఆర్ ఎస్ ఎస్ విభేదిస్తుందా ?**

**ఆర్ ఎస్ ఎస్ విభేదాలను స్పష్టం చేసిన జే పి నడ్డా?**

**అంతా రాజకీయ లబ్ది కొరకెనా ?**

(సిహెచ్ వి ప్రభాకర్ రావు)




భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జయప్రకాశ నడ్డా "ఇండియన్ ఎక్స్ ప్రెస్" దింపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెలిబుచ్చిన అభిప్రాయాలు ఆర్ ఎస్ ఎస్ %-% బిజేపి ల మధ్య ఉన్న విభేదాలను స్పష్టం చేసినట్లు చెప్పుకొంటున్నారు. గతంలో బిజేపి అంతా బలంగా లేని సమయంలో, పార్టీకి ఆర్ ఎస్ ఎస్ అవసరం పడి ఉంటుంది, కానీ ఇప్పుడు బిజేపి తనంత తానుగా ఎన్నికల్లో గెలవగల స్థాయికి చేరిందని నడ్డా ప్రకటించడం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. దీనిపై, మూడు రోజులు గడుస్తున్నా, ఇంతవరకు ఎవరు కూడా ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయలేదు.

గత కొంత కాలంగా ఆర్ ఎస్ ఎస్ అధినేత మోహన్ భాగవత్ తో ప్రధాని నరేంద్ర మోడికి సయోధ్య లేదని, వీరరిద్దరి మధ్య అనేక విషయాలలో పొరపొచ్చాలు వచ్చాయని, అందుకే ఈ ఎన్నికల్లో ఆర్ ఎస్ ఎస్ క్షేత్రస్థాయిలో బిజేపి కి అనుకూలంగా ఉత్సాహంతో పనిచేయడం లేదనే ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా, హిందీ భాషా రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్, బీహార్, హర్యానా, గత 50 ఏళ్ల నుండి ఎంతో బలంగా ఉన్న మధ్యప్రదేశ్ రాష్ట్రాలతో పాటు, గుజరాత్ లో కూడా ఈ ఇద్దరి మధ్య అంతంత మాత్రమే సఖ్యత తో ఉన్నట్లు తెలుస్తుంది.

బిజేపి లో అన్నీ తానే అయి వ్యవహరిస్తున్న ప్రదాయని నరేంద్ర మోడి, గత సంవత్సరం జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఎంతో మంది ఆర్ ఎస్ ఎస్ నేపథ్యం ఉన్న నాయకులను, ప్రధానంగా, సీనియర్ నాయకులను కాదని కొత్తవారికి, టిక్కట్లు ఇవ్వడాన్ని ఆర్ ఎస్ ఎస్ వ్యతిరేకించినా, ఏమి చేయలేక గమ్మున ఉండిపోయింది. అలాగే, మొదటి నుండి ఆర్ ఎస్ ఎస్ వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ నాయకులను పార్టీలో చేర్చుకొని, వారికే అగ్రస్థానం ఇవ్వడం, పదవులు ఇవ్వడాన్ని కూడా వ్యతిరేకించింది. గత వంద సంవత్సరాల నుండి కాంగ్రెస్ ను వ్యతిరేకిస్తూ, కాంగ్రెస్ పార్టీని పూర్తిగా తుద ముట్టించాలని కృషి చేస్తున్న ఆర్ ఎస్ ఎస్ ఆశయాలకు కాలరాస్తూ, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి, ఇతర పార్టీల నుండి వచ్చిన 125 మందికి పార్లమెంట్ టిక్కట్లు ఇవ్వడం కూడా వారికి రుచించలేదట. అందుకే వారు ఈ ఎన్నికల్లో అంతగా అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ప్రచారం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో జాతీయాధ్యక్షయుడు జయప్రకాష్ నడ్డా, ఆర్ ఎస్ ఎస్ లేకుండానే బిజేపి ఎన్నికల్లో గెలవగలదని, దాని అవసరమే లేదన్నట్లుగా చెప్పడం ఈ రెండిటి మధ్య ఉన్న దూరాన్ని తెలపకనే తెలుపుతుంది. ఈ సారి ఎన్నికల్లో గెలిస్తే ప్రధాని మోడి ని తప్పించి మరో వ్యక్తిని ప్రధానిగా చేయాలనే ఆలోచనలో ఆర్ ఎస్ ఎస్ నాయకత్వం ఉందనే వార్తల నేపథ్యంలో నడ్డా ఇంటర్వ్యూ ఎన్నో ప్రశ్నలకు తావిస్తుంది.

ఇంకా, యోగి ఆదిత్యనాథ్, హిమంత బిశ్వ శర్మ వంటి బీజేపీ నేతలు తమ ఎన్నికల ప్రచార ప్రసంగాల్లో కాశీ, మథురలోని దేవాలయాల గురించి మాట్లాడారని గుర్తు చేసిన నడ్డా, "ఎలాంటి అస్పష్టత లేదు. బిజెపి తన పాలంపూర్ తీర్మానంలో (జూన్ 1989) రామ మందిరం డిమాండ్‌ను పొందుపరిచింది. సుదీర్ఘ పోరాటం తర్వాత ఈ ఆలయం సాకారం అయింది. అది మా ఎజెండాలో ఉండేది. కొంతమంది భావోద్వేగానికి లోనవుతారు లేదా ఉత్సాహంగా ఉంటారు మరియు ఇతర విషయాల గురించి మాట్లాడతారు. మా పార్టీ పెద్ద పార్టీ, ప్రతి నాయకుడికి ఒక్కో శైలి ఉంటుందని అన్నారు. అంటే బిజేపి ఇంకా దేవాలయాలు, ముస్లిం %-% హిందువుల మధ్య విద్వేషాలను ఆధారంగా చేసుకొనే రాజకీయాలు చేయాలని అనుకొంటున్నాతలు స్పష్టం అవుతుంది.

స్వదేశీ ఆర్థిక విధానాలకు, విజ్ఞానికి ప్రధానాయట ఇచ్చే ఆర్ ఎస్ఎస్ సిద్దాంతలకు వ్యతిరేకంగా, ప్రధాని మోడి కార్పొరేట్లకు, కాంగ్రెస్ నుండి, ఇతర పార్టీల నుండి వచ్చిన వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంతోనే ఈ విభేదాలకు మూలంఅని అనుకొంటున్నారు. ఏమైనా ఈ ఎన్నికలు కాంగ్రె పార్టీకి, దేశ ప్రజాస్వామేనికే కదఉ, అఆర్ ఎస్ ఎస్ %-% బిజేపి ల అనుబంధానికి కూడా పరీక్షగా నిలువనున్నాయి.

# తిరుమలలో భారీగా భక్తుల రద్దీ!

**వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు భక్తులతో కిటకిట**

**రింగురోడ్డు మీదుగా ఆక్టోపస్ భవనం వరకూ 3 కిలోమీటర్ల మేర క్యూ**

**శ్రీవారి దర్శనానికి 24 గంటలు**



వేసవి సెలవుల నేపథ్యంలో మరికొన్ని రోజుల పాటు రద్దీ కొనసాగే అవకాశంతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక నుంచి భక్తులు శ్రీవారి దర్శనం కోసం పోటెత్తడంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు కిటకిటలాడుతున్నాయి. రింగు రోడ్డు మీదుగా ఆక్టోపస్ భనవం వరకూ సుమారు 3 కిలోమీటర్ల మేర భక్తులు బారులు తీరారు. కాగా, శ్రీవారి దర్శనానికి 24 గంటల సమయం పడుతోందని టీటీడీ ప్రకటించింది. క్యూలైన్లలో ఉన్న భక్తులకు అధికారులు తాగునీరు. అన్నప్రసాదాలు, పాలు అందిస్తున్నారు. టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, టీటీడీ భద్రతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. వేసవి సెలవుల నేపథ్యంలో ఈ రద్దీ మరికొన్ని రోజులు కొనసాగే అవకాశముంది.

# ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో మంటలు..

**బెంగళూరులో ఎమర్జెన్సీ ల్యాండింగ్**




బెంగళూరు: బెంగళూరు నుంచి కొచ్చికి బయలుదేరిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం శనివారం రాత్రి కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. ఇంజిన్‌లో మంటలు చెలరేగడమే అందుకు కారణం. 179 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయి. బెంగళూరు విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కాసేపటికే సిబ్బంది మంటల్ని గుర్తించారు. వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు సమాచారమిచ్చారు. దీంతో ఎయిర్‌పోర్టులో అత్యవసర ఏర్పాట్లు చేశారు. రాత్రి 11:12 గంటల సమయంలో విమానం సురక్షితంగా ల్యాండయ్యింది. మంటల్ని చూసిన ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురైనట్లు ప్రత్యక్ష సాక్షి తెలిపారు. ఎలాంటి ప్రమాదం లేదని భరోసా ఇస్తూనే సిబ్బంది ఎమర్జెన్సీ ఏర్పాట్లు చేశారని వెల్లడించారు. ఎట్టకేలకు రన్‌వేపై క్రాష్ ల్యాండ్ అయిన విమానం నుంచి ప్రయాణికులు ఓపెన్ ఎగ్జిట్ ద్వారా బయటకు వచ్చారు. ఈ క్రమంలో కొంత మందికి స్వల్ప గాయాలయ్యాయి. అప్పటికే ఫైరింజన్లు, అంబులెన్సులను సిద్ధంగా ఉంచారు. విమానం ఆగిన వెంటనే మంటలను ఆర్పారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా ప్రయాణికులను రన్‌వే నుంచి ఎయిర్‌పోర్టు లోపలికి తీసుకెళ్లారు. జరిగిన ఘటనపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విచారం వ్యక్తం చేసింది. నియంత్రణా సంస్థలతో కలిసి దర్యాప్తు చేస్తామని తెలిపింది. మంటలు చెలరేగడానికి గల కారణాలను తెలుసుకుంటామని పేర్కొంది. శుక్రవారం దిల్లీ నుంచి బెంగళూరుకు బయలుదేరిన ఎయిరిండియా విమానంలోనూ ఇదే తరహా ఘటన జరిగింది. ఏసీలో మంటలు రావటంతో వెంటనే దిల్లీ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండయ్యింది.

# సిగ్నల్‌కు బురద పూసి దోపిడీకి యత్నం..
# ప్రయాణికులు ఎదురు తిరగడంతో పరార్

**ఉత్తరాఖండ్‌లోని లక్సర్‌లో వెలుగు చూసిన ఘటన**

**దుండగులు సిగ్నల్‌కు బురద పూయడంతో నిలిచిపోయిన పాటలీపుత్ర ఎక్స్‌ప్రెస్, గోరఖ్‌పూర్ - చండీగఢ్ రైళ్లు**

**ప్రయాణికుల నుంచి వస్తువులు, నగదు చోరీకి యత్నం**

**ప్రయాణికులు ఎదురుతిరగడంతో పరార్**

**ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన రైల్వే పోలీసులు**

ఉత్తరాఖండ్‌లోని లక్సర్‌లో దోపిడీ దొంగలు అసాధారణ రీతిలో చోరీకి యత్నించారు. సిగ్నల్‌కు బురద పూసి రైళ్లలో దోపిడీ చేసేందుకు ప్రయత్నించారు. ప్రయాణికులు ఎదురుతిరగడంతో గత్యంతరం లేక పరారయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మోరాదాబాద్ - సహారన్‌పూర్ రైల్వే డివిజన్ లక్సర్ రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న రైలు సిగ్నల్‌కు కొందరు దుండగులు బురద పూశారు. సిగ్నల్ కనిపించకపోవడంతో పాటలీపుత్ర ఎక్స్‌ప్రెస్, గోరఖ్‌పూర్ - చండీగఢ్ స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. అనంతరం, ప్రయాణికుల వస్తువులు, నగదును దోపిడీ చేసేందుకు దుండగులు ప్రయత్నించారు. ప్రయాణికులు ఎదురు తిరగడంతో పరారయ్యారు. ఈలోపు లోకో పైలట్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. లక్సర్ ఆర్పీఎఫ్ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ రవి శివాచ్, జీఆర్పీ పోలీస్ స్టేషన్ హెడ్ సంజయ్ శర్మ, జీఆర్పీ ఎస్పీ సరితా డోభాల్ ఘటన స్థలానికి చేరుకుని దోపిడీ యత్నం తీరుతెన్నులను పరిశీలించారు. విచారణకు ఆదేశించారు.



# అత్యంత పొట్టి మహిళతో ది గ్రేట్ ఖలీ..

'ది గ్రేట్ ఖలీ'గా పేరుపొందిన వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ (డబ్ల్యూడబ్ల్యూఈ) స్టార్ దలీప్ సింగ్ రానా.. ఇటీవల ప్రపంచంలోనే అత్యంత పొట్టి మహిళగా రికార్డు సృష్టించిన జ్యోతి అమ్గేని కలిశారు. ఈ వీడియోను ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. వీడియోలో జ్యోతి ఆమ్గేను ఖలీ ఒంటి చేత్తో సరదాగా పైకి ఎత్తగా.. ఆమె చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. వీరిద్దరూ ఇలా ఒకే చోట కనిపించడం చూసి నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. 'వారిద్దరూ చాలా సరదాగా ఉన్నారు..' 'ఇలా చూస్తుంటే సంతోషంగా ఉంది' అంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు. ఈ వీడియో ఇప్పటి వరకూ 92 మిలియన్ల వీక్షణలు, రెండు మిలియన్లకు పైగా లైక్‌లు పొందింది. 1993 డిసెంబర్ 6న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జన్మించిన జ్యోతి ఆమ్గే 62.8 సెంటీమీటర్ల ఎత్తు మాత్రమే పెరిగింది. ఆమె ఎత్తు 2 ఏళ్ల పిల్లల కంటే తక్కువ. దీంతో ప్రపంచంలోనే అతి పొట్టి మహిళగా రికార్డును పొందారు. 2012లో రియాలిటీ టీవీ షో బిగ్ బాస్‌లో ఆమె అతిథిగా కనిపించి అలరించారు.



# ఎయిర్‌లైన్స్ లాభాల్లో బిగ్ జంప్..

**ఉద్యోగులకు 8 నెలల జీతం బోనస్..**



ప్రముఖ విమానయాన సంస్థ సింగపూర్ ఎయిర్‌లైన్స్ రికార్డు స్థాయిలో లాభాలు నమోదు చేసింది. అంచనాలకు మించి లాభాలు నమోదు చేయడంతో తన సిబ్బందికి బంపర్ ఆఫర్ అందించాలని నిర్ణయించింది. ఎనిమిది నెలల జీతాన్ని బోనస్‌గా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కరోనా మహమ్మారి కారణంగా దాదాపుగా అన్ని ఎయిర్‌లైన్ సంస్థలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఆ తర్వాత పరిస్థితులు అనుకూలించి.. చైనా, హాంకాంగ్, జపాన్, తైవాన్ దేశాల సరిహద్దులు పూర్తిగా తెరచుకోవడమే తిరిగి సంస్థ లాభాల బాట పట్టడానికి కారణం అని సింగపూర్ ఎయిర్‌లైన్స్ తెలిపింది. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో విమానయాన సంస్థ రికార్డు స్థాయిలో 1.98 బిలియన్ డాలర్ల వార్షిక నికర లాభాన్ని నమోదు చేసింది. దీంతో మార్చి ముగిసే సమయానికి ఎయిర్‌లైన్ నికర ఆదాయం 24 శాతం పెరిగి 2.7 బిలియన్ డాలర్లకు చేరింది. ప్యాసింజర్లకు సౌకర్యవంతమైన ప్రయాణ వసతుల్ని కల్పించడంతో పాటు తమ ఉద్యోగుల మెరుగైన పనితీరే ఈ వృద్ధికి కారణమని కంపెనీ పేర్కొంది. అందుకే లాభాల్లో కొంత భాగాన్ని ఉద్యోగులకు బోనస్ రూపంలో చెల్లించనున్నట్లు సంస్థ ప్రకటించింది. గత సంవత్సరంలో ఏకంగా 36.4 మిలియన్ల మంది ప్రయాణికులకు సేవలు అందించినట్లు తెలిపింది. ఇలా కంపెనీ ఆర్జించిన లాభాలను బోనస్ రూపంలో ఉద్యోగులకు ఇవ్వడం ఇదేం తొలిసారి కాదు. గతంలో దుబాయ్ ఎమిరేట్స్ కూడా ఇలానే 20 వారాల జీతాన్ని బోనస్‌గా అందించింది.

**ఘనంగా మహాభాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి (ఎంబీబీఎస్)**

**శ్రీ శారదా చంద్రమౌళీశ్వర రుద్రసేవ పరిషత్ 18 వ వార్షికోత్సవ వేడుకలు**

జమ్మూ మే 19 (ప్రజా మంటలు)

మహాభాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి ఎంబిబిఎస్ శ్రీ శారద చంద్రమౌళీశ్వర రుద్రసేవ పరిషత్ 18వ వార్షికోత్సవ వేడుకలు జమ్ములోని వైష్ణవి దేవి క్షేత్రంలో ఈనెల 17న శ్రీ గణపతి మహాలక్ష్మి సుదర్శన రుద్ర సహిత శత చండీ యాగం తో వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. కాగా ఆదివారం ఉదయం స్థాపిత దేవత పూజ, చండీ పారాయణములు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, కుంకుమార్చన, నవగ్రహ, దుర్గా, లక్ష్మీ, సరస్వతి, సుదర్శన ,రుద్ర హెూమములు నిర్వహించారు. సాయంత్రం ప్రదోషకాల పూజ, రాజోపచారములు, నామ సంకీర్తన, తీర్థప్రసాద వితరణ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణలోని సంఘ బాధ్యులు, సభ్యులు, వివిధ జిల్లాల నుండి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అందుకే భారత్‌తో వాణిజ్య బంధం తెగిపోయింది: పాక్



ఇస్లామాబాద్: పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాక్ దిగుమతులపై భారత్ అధిక సుంకాలు విధించడం ప్రారంభించిందని ఆ దేశ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దర్ తెలిపారు. అందుకే ఇరు దేశాల మధ్య వాణిజ్య బంధం నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆ దేశ నేషనల్ అసెంబ్లీకి శనివారం ఆయన రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. "పుల్వామా ఘటన తర్వాత పాక్ నుంచి వచ్చే దిగుమతులుపై 200 శాతం సుంకం విధించాలని భారత్ నిర్ణయించింది. కశ్మీర్ బస్సు సేవలను నిలిపివేసింది. సరిహద్దు వెంట వాణిజ్య కార్యకలాపాలను ఆపేసింది" అని ఇషాక్ పేర్కొన్నారు. భారత్ సహా పొరుగు దేశాలతో పాక్ ఎదుర్కొంటున్న సవాళ్లేంటని ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు ఆయన పై విధంగా సమాధానం ఇచ్చారు. భారత్‌తో వాణిజ్య సంబంధాలను పునరుద్ధరణ విషయంలో పాక్ (%ఖుఎఅర్ఖుఅ%) వ్యాపార వర్గాలు ఆతృతగా ఉన్నాయని మార్చిలో లండన్‌లో జరిగిన ఓ సమావేశంలో ఇషాక్ అన్నారు. అనంతరం భారత్‌తో వాణిజ్యాన్ని పునరుద్ధరించే ప్రణాళికలేవీ లేవని ఆయన కార్యాలయం మరో ప్రకటన విడుదల చేయడం గమనార్హం. కిర్గిజ్‌స్థాన్లో విదేశీ విద్యార్థులపై మూకదాడులుపుల్వామా ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే విధానానికి స్వస్తి పలకాలని భారత్ డిమాండ్ చేస్తోంది. తద్వారా ఇతర సమస్యల పరిష్కారానికి సానుకూల వాతావరణాన్ని కల్పించే బాధ్యత పాక్‌పైనే ఉందని స్పష్టం చేస్తూ వస్తోంది. దాయాది దేశం మాత్రం ఇప్పటి వరకు ఆ దిశగా ఎలాంటి నిర్మాణాత్మక చర్యలు తీసుకోవడం లేదు. పైగా తమ భూభాగం నుంచి ఉగ్రకార్యకలాపాలు కొనసాగడం లేదంటూ వితండవాదం చేస్తోంది.

## ఘనంగా ప్రారంభమైన మదన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



**జగిత్యాల మే 19 (ప్రజామంటలు):**
జిల్లా కేంద్రంలోని శ్రీ మదన వేణు గోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభ మయ్యాయి. అందులో భాగంగా ఆదివారం కొట్నం ఎదురుకొళ్ళు కార్య క్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈనాటి కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య వాస్తు పౌరాణిక వేధ పండితులు నంబి వేణు గోపాల ఆచార్య కౌశిక, సమస్త నంబి పరివారం, భక్తులు, మాతలు, అర్చక బృందం పాల్గొన్నారు.

### బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో
## అల్పాహారం, అన్నదానం కార్యక్రమం



**కరీంనగర్ మే 19(ప్రజామంటలు):**
స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 250 మందికి పైగా టిఫిన్ ఇడ్లీ, బొంద, సాంబార్ అలాగే తిరిగి మధ్యాహ్నం 12:30 ని.లకు 300 మందికి పైగా పప్పు సాంబార్, పెరుగు భోజనంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొండ శ్రీనివాస్-రజిత మాట్లాడుతూ.... మా 33వ పెళ్ళి రోజు సందర్భంగా ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం మధ్యాహ్నం అన్నదానం పేషంట్లకి మరియు నిరుపేదలకి మా చేత్తో వారికి సేవా చెయ్యడం అదృష్టంగా భావిస్తున్నామని ఈరోజు మా పెళ్లి రోజు మాకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, సహకరించిన బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండ శ్రీనివాస్, సేవా సమితి అధ్యక్షులు రాచమల్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పల్లెర్ల శ్రీనివాస్, కోశాధికారి కె. వేణుగోపాల్ మరియు సభ్యులు అయితే రాజేందర్, కొమురవెల్లి రాకేష్, పాలడు శ్రీనివాస్, చాడా సమ్మయ్య, తనుగుల హరిదీప్, తొడుపునూరి సత్యనారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## "బి.బి.కే. క్రికెట్ కప్" విజేత దమ్మన్నపేట

**- రన్నర్ గా నిలిచిన లక్ష్మీపూర్ - మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ 'సాగర్'**



**గొల్లపల్లి మే 19 (ప్రజామంటలు):**
మండలంలోని భీమ్రాజు పల్లి గ్రామంలో భీమ్రాజుపల్లి బొమ్మన కుమార్ క్రికెట్ టోర్నమెంటు (బి.బి.కే.) రెండవ రోజు ఆదివారం నిర్వాకులు బొమ్మన కుమార్ ప్రారంభించారు. క.శ.కంది లక్ష్మీ నరసమ్మ, నారాయణ, బొమ్మన వెంకమ్మ, బుచ్చయ్య జ్ఞాపకార్ధంగా క్రికెట్ టోర్నమెంటు బొమ్మన కుమార్ నిర్వహించారు. రెండు రోజుల పాటు సాగిన ఆటల్లో భీమరాజు పల్లి లక్ష్మీపూర్ దమ్మన్నపేట పాల్గొన్నాయి. ఆదివారం ఉదయం జరిగిన జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్లో భీమ్ రాజుపల్లి పై లక్ష్మీపూర్ జట్టు విజయం సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నిలిచింది. సాయంత్రం జరిగిన ఫైనల్ మ్యాచ్లో లక్ష్మీపూర్ దమ్మన్నపేట జట్లు తలపడగా దమ్మన్నపేట జట్టు విన్నర్ గా నిలిచింది. లక్ష్మీపూర్ జట్టు రన్నర్ గా నిలువగా సాగర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విన్నర్ గా నిలిచారు. విన్నర్ గా నిలిచిన దామన్నపేట జట్టుకు, రన్నర్ గా నిలిచిన లక్ష్మీపూర్ జట్టుకు భీమ్ రాజు పల్లి బొమ్మన కుమార్ క్రికెట్ టోర్నమెంట్ (బిబికె) కప్పు ట్రోఫీని స్పాన్సర్ బొమ్మన కుమార్, ముక్తామని, నరేందర్ చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మన నరేందర్, చౌటపల్లి తిరుపతి, బొమ్మన వెంకటేశం, కంది స్వామి, సింగారపు లచ్చయ్య, మహేష్, సాగర్, సామలరవి, రాయలింగు, కంది వెంకటేశం, కంది సత్యనారాయణ, చింతల రవీందర్ పాల్గొన్నారు.

## దుస్తులు, బట్టర్ మిల్క్ పంపిణి చేసిన స్కై ఫౌండేషన్

**పద్మనగర్ మే 19 (ప్రజామంటలు):**



వేసవిలో ఇబ్బందులను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న ఆర్.టి.సి డ్రైవర్లు, కండక్టర్లు, పాదచా రులు, వాహనదారులకు, బట్టర్ మిల్క్, బిస్కెట్స్ అందించి, రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథ లు, నిరాశ్రయులు, సంచార జాతుల వారికి దుస్తులు, బట్టర్ మిల్క్, బిస్కెట్ ప్యాకెట్స్ అందించాము. ఈ కార్యక్రమములో స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు కీర్తి, మానస, ఖుషి కోమల్, అఖిల్, శుభం మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ అభ్యర్థి డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వేలేర్ మే 19 (ప్రజామంటలు):**
హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో టిపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కుటుంబ సభ్యులతో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# దుబాయిలో మోసాల ముఠా ఉచ్చులో జగిత్యాల వాసి గొల్లపెల్లి రాజేష్

**• 'ట్రావెల్ బ్యాన్' బాధితుడికి అండగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి •సహాయార్థం ఇండియన్ కాన్సులేట్ కు వైర్లెస్ మెస్సేజ్**



జగిత్యాల మే 19 (ప్రజామంటలు): ఉపాధి కోసం దుబాయి వెళ్లిన రాజేష్ అనే వ్యక్తి అక్కడి బ్యాంక్ మోసాలకు పాల్పడే ముఠా ఉచ్చులో చిక్కి పోలీసులు స్వంత గ్రామానికి రాకుండా (ట్రావెల్ బ్యాన్) ప్రయాణ నిషేధం విధించగా కుటుంబం ఆందోళన చెందుతోంది. ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి ఎలాగైనా రక్షించాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు. ఈ విషయాన్ని జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఓ) దృష్టికి తీసుకెళ్లారు. అలాగే తగిన సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా దుబాయిలోని ఇండియన్ కాన్సులేట్, ఢిల్లీలో గల విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యాలయానికి ఈనెల 18 న వైర్ లెస్ మెస్సేజ్ పంపించి రాజేష్ కుటుంబానికి జీవన్ రెడ్డి అండగా నిలిచారు. కుటుంబ సభ్యులకథనం ప్రకారం జగిత్యాల పట్టణం కటికెవాడకు చెందిన గొల్లపెల్లి రాజేష్ (39) అనే యువకుడు బతుకుదెరువు కోసం గత డిసెంబర్ లో ఆజాద్ వీసాపై దుబాయికి వెళ్ళాడు. ఎంప్లాయిమెంట్ వీసా ఉన్నప్పటికీ, సరైన ఉద్యోగం లేక ఉద్యోగ ప్రయత్నాల్లో ఉండగా ఒక ముఠా మోసపూరిత మాటలు నమ్మి అక్కడ కేసులో ఇరుక్కుపోయారని తెలిపారు. బ్యాంకుల ద్వారా అప్పు తీసుకుని ఏదైనా బిజినెస్ చేయొచ్చని ఒక ముఠా రాజేష్ ను నమ్మించి అతనితో 6 బ్యాంకుల్లో ఖాతాలను తీయించి డెబిట్ కార్డులు, చెక్ బుక్కులు తీసుకున్నారని తెలిపారు. అయితే రాజేష్ బ్యాంకు ఖాతాలు అనుమానాస్పదంగా ఉన్నాయని దర్యాప్తు కోసం దుబాయిలోని అల్ బరసహ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు పూర్తయ్యేవరకు దుబాయి దాటి వెళ్లకుండా రాజేష్ పై 'ట్రావెల్ బ్యాన్' (ప్రయాణ నిషేధం) విధించారని కుటుంబ సభ్యులు వివరించారు. దుబాయిలో బ్యాంకు మోసాల ముఠా ఉచ్చులో చిక్కిన రాజేష్ ను రక్షించాలని అతని కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి తమ గోడు వెళ్లబోసుకోగా కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇస్తూనే రక్షించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు.

# ప్రజా క్షేత్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి శిక్ష తప్పదు

**• రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన • బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**


**జమ్మికుంట మే 19 (ప్రజామంటలు):**
జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన ఈరోజు జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి, మాయమటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని సంపత్ రావు ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం వరి దాన్యాన్ని కొనుగోలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. ఎలాంటి కోతలు లేకుండా పండిన ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేసి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో లాగానే ఈ ప్రభుత్వంలో కూడా క్వింటాలు వరి ధాన్యానికి 5 నుండి 7 కిలోల వరకు కటింగ్ చేస్తున్నారని, కానీ ఈవిషయం కాంగ్రెస్ ప్రభుత్వానికి,రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు కనపడకపోవడం శోచనీయమని అన్నారు. రేవంత్ రెడ్డికి రైతులకు ఇచ్చిన హామీల పట్ల చిత్తశుద్ధి లేదని,ఉంటే కొనుగోలుకు ముందే అధికారులతో సమీక్ష జరిపే వాడని సంపత్ రావు ఆరోపించారు. దొంగలు పద్దంక ఆరు నెలలకు కుక్కలు మొరిగిన చందంగా వరి ధాన్యం కొనుగోలు చివరి దశకు వచ్చే సమయంలో రేవంత్ రెడ్డి సమీక్ష పేరిట రైతులను మభ్య పెట్టడానికి చూస్తున్నాడని సంపత్ రావు చురకంటించారు. అకాల వర్షంతో తడిచిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు, తరుగు లేకుండా కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల పేరిట అమలు కానీ హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పుడు తప్పించుకుని తిరుగుతున్నాడని సంపత్ రావు మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని సంపత్ రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు తో పాటు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, కోర రవీందర్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, అప్ప మధు యాదవ్, కొమ్ము అశోక్, ఇటుకల స్వరూప, కొండ్లె నాగేష్, రావుల శ్రీనివాస్, మోడం రాజు, ముకుంద సుధాకర్, వేముల జగన్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, వీణవంక శివ, ఎర్ర వెంకటేష్, సృజన శ్రీ, కేశ సరూప, ఆవంచ వెంకటేష్, నాగపురి విజయ్, తాళ్ల పెల్లి తిరుపతి, కురుమిల అశోక్, మంతిని అశోక్, రామస్వామి, ఎదులాపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలల్లో ఫైన్ ఆర్ట్స్, ఆర్మ్డ్ ఫోర్సెస్ కోర్సులకు దరఖాస్తులు చేసుకోండి

**టిజిపిప రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)**

**జమ్మికుంట మే 19 (ప్రజామంటలు):**
గిరిజన గురుకుల సొసైటీ ఆధ్వర్యంలోని మహిళల ఫైన్ ఆర్ట్స్ అకాడమీ (సిరిసిల్ల)లో బిబీఏ ఆనర్స్ ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ డిజైన్, ఫొటోగ్రఫీ-డిజిటల్ ఇమేజింగ్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ఆసక్తి కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) తెలిపారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినులు ఈ నెల 10 నుంచి 30 వరకు సిరిసిల్ల కళాశాలలో దరఖాస్తులు అందజేయవచ్చని అన్నారు. అదే విధంగా వరంగల్ జిల్లా అశోక్నగర్లోని గిరిజన గురుకుల ఆర్మ్డ్ ఫోర్సెస్ అకాడమీ (పురుషులు) లో బీఎస్సీ (ఎంపీసీ) బీఏ (హెచ్ఈపీ) డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 10 నుంచి 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సద్వినియోగం ఇందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం సంవత్సరానికి లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యతోపాటు, నాణ్యమైన భోజనం, మౌలిక సదుపాయాలు,కాలేజీయూనిఫామ్,నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, ఇస్తారని తెలిపారు. ఇట్టి గొప్ప అవకాశాన్ని నిరుపేద బిడ్డలు సద్విని యోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థిని విద్యార్థులు మీ సేవ/ ఆన్ లైన్ సెంటర్ కి వెళ్లి గిరిజన గురుకుల సొసైటీ, గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలల వెబ్సైట్కి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.



## చట్టాలపై అవగాహన సదస్సు

**గొల్లపల్లి మే 19 (ప్రజామంటలు):**
గొల్లపల్లి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన చట్టపరమైన అవగాహన కార్యక్రమానికి జగిత్యాల జిల్లా 2వ అడిషనల్ జడ్జి వినీల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా 2వ అడిషనల్ జడ్జి వినీల్ కుమార్ మాట్లాడుతూ.... చట్టానికి వ్యతిరేకమైన పనులు చేయకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు ఏమైనా సమస్యలు ఉంటే చట్టానికి లోబడి పరిష్కరించుకోవాలని అన్నారు. యువత గంజాయికి బానిస కాకుండా చెడు దారిలో వెళ్లవద్దని తల్లిదండ్రులపై ఎంతైనా బాధ్యత ఉంటుందని తెలిపారు, వాహనాలు నడిపే వారికి ఆటో డ్రైవర్లు అందరికీ లైసెన్సు ,ఫిట్నెస్ తీసుకోవాలని తెలియజేశారు. డబ్బులు లేని వారు ఏదైనా కోర్టు సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు లేదా కోర్టుకు వచ్చి తెల్ల కాగితం మీద దరఖాస్తు రాసిస్తే కోర్టే ప్రభుత్వ లాయర్ ని నియమిస్తుందని అన్నారు .అనంతరం 2 వ అడిషనల్ అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో జగిత్యాల న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షులు డబ్బు లక్ష్మారెడ్డి, విశాలాదిత్యారావు, నిఖిల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ఎస్సై సిహెచ్ సతీష్ కోర్ట్ కానిస్టేబుల్ ఎల్లయ్య పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### కులగణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే
# స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి
## బిసి సంక్షేమ సంఘం డిమాండ్

**జగిత్యాల మే 19 (ప్రజామంటలు):**
జిల్లా కేంద్రంలో జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ%%. బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 నుంచి 48 శాతానికి పెంచుతామన్న హామీ నెరవేర్చాలని కుల గణన చేపట్టి బిసి లకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, లేదంటే ఎన్నికలను అడ్డుకుంటామని కులగణనపై ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఆయన పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికలు జరపాలని 13 బీసీ సంఘాలు 30 కుల సంఘాలు డిమాండ్ చేశాయి. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం పెంచాలని 13 బీసీ సంఘాలు, 30 కుల సంఘాలు, డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనా రాయణ, సంయుక్త రాష్ట ఆర్గనైజింగ్ సెక్రెటరీ అలిశెట్టి ఈశ్వరయ్య, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బిసి సంక్షేమ సంఘం యూత్ కో ఆర్డినేటర్ హృషికేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## టెన్నిస్ అండర్ - 14 సింగిల్స్, డబుల్స్ ఆసియన్ విజేతగా వనపర్తి బాలిక సాన్వీ రెడ్డి

**శాలువాతో సన్మానించిన రాష్ట ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి**

**హైద్రాబాద్ మే 19 (ప్రజామంటలు):**




టెన్నిస్ అండర్ - 14 సింగిల్స్, డబుల్స్ లో ఆసియన్ విజేతగా భారత దేశం తరపున ఆడిన వనపర్తి మండలం చిన్నగుంటపల్లి గ్రామానికి చెందిన వీ. సాన్వీ రెడ్డి నిలిచారు. టెన్నిస్ లో భారత దేశం గౌరవాన్ని ఆసియన్ స్థాయిలో సాన్వీ రెడ్డి నిలిపారు.టెన్నిస్ ఆసియన్ స్థాయి పోటీలు బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఈనెల 13 నుంచి 17 వ తేదీ వరకు జరిగాయి. 17 న జరిగిన టెన్నిస్ టోర్నమెంట్ ఫైనల్స్ సింగిల్స్ లో బంగ్లాదేశ్ దేశానికి చెందిన సుమేరా అఖ్తర్ పై 7-6, 6-2 తేడాతో భారత దేశ టెన్నిస్ క్రీడాకారిణి సాన్వీ రెడ్డి విజయం సాధించారు. డబుల్స్ ఫైనల్స్ లో భారత దేశ జోడి సాన్వీ రెడ్డి, నయీమా హుస్సేన్ బంగ్లాదేశ్ దేశ జోడి హైదర్ హుమేర, సుమేర అఖ్తర్ పై 7-5, 6-2 స్కోర్ తో విజయం సాధించారు. సాన్వీ రెడ్డి సోదరుడు తనీష్ రెడ్డి టెన్నిస్ అండర్ -14 ఆసియన్ స్థాయి పోటీల్లో క్వార్టర్ ఫైనల్స్ వరకు చేరారు.బంగ్లాదేశ్ నుంచి శనివారం హైదరాబాద్ కు చేరుకున్న సాన్వీ రెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి భారత దేశం, తెలంగాణ రాష్ట్రం, పాలమూరు-వనపర్తి జిల్లా పేరు ప్రఖ్యాతులు ప్రపంచానికి చాటి చెప్పాలని చిన్నారెడ్డి ఆకాక్షించారు. సాన్వీ రెడ్డి, తనీష్ రెడ్డి తల్లిదండ్రులు వీ. చైతన్య రెడ్డి, సౌమ్య లను చిన్నారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రాక్టర్ పై గడ్డి తరలిస్తుండగా విద్యుత్ తీగ తెగి గడ్డికి అంటుకున్న మంటలు మంటలార్పిన స్థానికులు

**గొల్లపల్లి మే 19 (ప్రజామంటలు):**



గొల్లపల్లి మండలము రాఘవపట్నంలో పొలం నుండి ట్రాక్టర్ పై గేదెల కోసం ఇంటికి గడ్డిని తీసుకు వస్తుండగా విద్యుత్ లూజ్ వైరు తెగి గడ్డికి మంటలు అంటుకోగా స్థానికులు మంటలను అర్పివేయడంతో ప్రమాదం తప్పింది. మండలం లోని రాఘవపట్నం కు చెందిన శ్రీపతుల శంకరయ్య కు ఇంటిపక్కనే డైరీ పామ్ ఉండగా గడ్డిని ట్రాక్టర్ లో తీసుకు వస్తుండగా సర్వీస్ వైరు తెగి మంటలు వ్యాపించాయి. డ్రైవర్ వెంటనే గడ్డి కట్టలను ట్రాక్టర్ నుండి కూలగొట్టాడు. దాంతో ట్రాక్టర్ కు ప్రమాదం తప్పగా స్థానికులు మంటలను ఆర్పీ వేశారు. తమ ఇండ్ల వద్ద విద్యుత్ స్తంబాలు వేయకపోవడంతో అర కిలోమీటర్ దూరంనుండి సర్వీస్ వైరును కట్టెలకు కట్టుకొని తీసుకుంటున్నాం. తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయమై విద్యుత్ అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని బాధితుడు పేర్కొన్నాడు.

# ఎక్స్ కర్షన్



మమ్మీ! అంటూ ప్రణయ్ బ్యాగ్ తీసుకుని ఇంట్లోకి వస్తూనే కాళ్ళకున్న షూస్ అటొకటి ఇంకోటి విసిరేశాడు. సమత పాలగ్లాసుతో ఎదురొచ్చి భుజం మీది బ్యాగును తీసుకుని పక్కన పెట్టింది. పాలగ్లాసు ప్రణయ్ కిచ్చి పక్కనే కూర్చున్నది.

'మమ్మీ వచ్చేవారం ఎక్స్ కర్షన్ కు తీసుకెళ్తారట ఇంట్లో చెప్పమన్నారు డైరీలో కూడా రాశారు చూడు. అంటూ డైరీ ఇచ్చాడు ప్రణయ్. ప్రణయ్ మూడో తరగతి చదువుతున్నాడు. ఏడేళ్ళ వయసు వాడు. ఇంటికి దగ్గర్లో ఉన్న ప్రైవేటు స్కూల్లో చదువుతున్నాడు సమత, వినయ్ లు పెద్ద పేరు పొందిన స్కూళ్ళలో రూల్స్, డబ్బులు ఎక్కువ అని చేర్చలేదు. ఇక్కడ చదువు చెప్పటం పరవాలేదు గానీ ఏదో ఒక వంకతో నెలకోసారి డబ్బులు వసూలు చేస్తూనే ఉంటారు.

సమత డైరి చూసింది. విశాఖపట్నం తీసుకువెళు తున్నామనీ పిల్లల్ని పంపాలనీ రాసి ఉన్నది విశాఖపట్నం చాలా దూరం. అందులోనూ సముద్రం దగ్గరకు తీసుకువెళ్తారు. పిల్లలు ఒకచోట ఉండరు ప్రణయ్ ను ప%శీ%పద్దులే అని మనసులో అనుకున్నది సనుత.

తెల్లవారి స్కూలుకు వెళుతున్నపుడు ప్రణయ్ అడిగాడు. "ఎక్స్ కర్షన్ కు పేరివ్వాలా" అన్నాడు. "వద్దు కన్నా! ఈసారి ఈ సారి మనం వెళదాంలే విశాఖపట్నం. నీకు మంచి కారు బొమ్మ కొనిస్తాగా" అన్నది సమత.

"సరే మమ్మీ! కొత్త కారు బొమ్మ కొనుక్కుంటాను" అన్నాడు సంతోషంగా ప్రణయ్. బై చెప్పి స్కూలుకు వెళ్ళిపోయాడు. ఈ విషయం సమత భర్తకు చెప్పింది "ఏమొద్దులే ఖర్చయ్యే దానికన్నా ఎక్కువ డబ్బు వసూలు చేస్తారు." అన్నాడు వినయ్ విసుగ్గా.

సాయంత్ర%శీ% ప్రణయ్ ఇంటికి వస్తూనే "మమ్మీ నేను ఎక్స్ కర్షన్ కు వెళ్ళాల్సి%శీ%దే. ఎవరు రాకపోయినా ఊరుకోరట నేను పేరివ్వకపోతే టీచర్ కొప్పడింది" అని చెప్పాడు వద్దులే అనుకున్నాం కదా ప్రణయ్! నీకు కారు కూడా కొనిస్తానన్నాను కదరా! "బుజ్జగింపు ధోరణిలో" అన్నది సమత.

"నాకు వెళ్ళలని ఇష్టమేం లేదమ్మా! హాయి గా ఇంట్లో ఉండి కొత్త కారుతో ఆడుకోవచ్చు కూడా కానీ మా టీచర్ ఊరుకోవడం లేదు. రాకపోతే ఎగ్జామ్స్ లో ఫెయిల్ చేస్తారట కూడా రేపు పేరిచ్చి డబ్బులు కట్టేయమని చెప్పింది" ప్రణయ్ భయపడుతూ చెప్పాడు.

సమతకు కోపం వచ్చింది ప్రణయ్ క్లాస్ టీచర్ కు ఫోన్ చేసింది. ఆమె కూడా అలాగే మాట్లాడింది "ఇది స్కూలు తరపున విహారయాత్ర. మీరు పంపాల్సిందే, బస్సు నిండా జనం రాకపోతే బస్సు వారు ఎక్కువ డబ్బులు అడుగుతాడు పిల్లలతో ఒక టీచర్ కూడా వస్తున్నాడు. ఒక ఆయమ్మ కూడా వస్తుంది. ఈ విహారయాత్రకు పంపకపోతే అటెండెన్స్ ఇవ్వ" అంటూ బెదిరింపు ధోరరీలో అన్నది ఆమెతో మాట్లాడి ఉపయోగం లేదనిపించింది సమతకు.

సాయంత్రం భర్త ఇంటికి వచ్చాక ఈ విషయమంతా వివరించింది సమత. వినయ్ కు కోపం వచ్చింది. "పిల్లవాన్ని పంపటం మనిష్టమా! వాళ్ళిష్టమా! రేపొద్దున అక్కడేమన్నా జరిగితే ఎవరు బాధ్యులు. ప్రతి నెల ఏదో ఒకటి చెప్పి డబ్బులు దాచుకుంటూనే ఉంటారు. వాళ్ళు చెప్పగానే పంపించటానికి డబ్బులు ఉ%శీ%డవద్దా! అసలే నెలాఖరు రోజులు ఇంత డబ్బులు కట్టమంటే ఎక్కడ్నుంచి తేవాలి" అన్నాడు వినయ్ కస్సుబుస్సులాడుతూ!

సమత ఆలోచిస్తూ ఉన్నది. ఇంతలో ప్రణయ్ కూడా వచ్చేశాడు వస్తూనే ఏడుపు మొదులు పెట్టాడు! "మా టీచర్ ఈరోజు నన్ను బాగా తిట్టింది. క్లాసులో అందరికీ ఖచ్చితంగా ఎక్స్ కర్షన్ కు రావాల్సిందేనని చెప్పింది బస్సులో తినటానికి కారప్పూసలు, లడ్డూలు తెచ్చుకోమని కూడా చెప్పింది. అక్కడకు రాకపోతే పరిక్షలో మార్కులు తగ్గిస్తానని చెప్పింది" అంటూ ప్రణయ్ ఏడుపు గొంతుతో చెప్పాడు. ప్రణయ్ కు అప్పటికేదో సర్దిచెప్పి ఊరుకోబెట్టింది సమత.

ఇదేమిటీ వీళ్ళ బలవంతం. ప్రణయ్ చిన్నవాడు ఒక చోట కుదురుగా ఉండడు. జనంలో తప్పిపోతే ఏం చేస్తారు. అరవై మంది పిల్లలకు ఇద్దరు ముగ్గురు 'టీచర్లు ఉంటే ఎలా చూసుకుంటారు. ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగితే ఏం చేయాలి. అసలిదంతా పిల్లల మీద ప్రేమనా! డబ్బు మీద ప్రేమనా! సమత ఆలోచిస్తూ ఆలోచిస్తూ విసిగిపోయింది. ఆ మరునాడు స్కూలుకు వెళ్ళాలని నిర్ణయించుకున్నది.

మర్నాడు ఇంట్లో వేరే పని ఉండటంతో స్కూలుకు వెళ్ళలేకపోయింది. సాయంత్రం ప్రణయ్ చాలా హుషారుగా వచ్చాడు. "అమ్మా! ఎక్స్ కర్షన్ లో చాలా బాగుంటుందట. అక్కడ జూపార్కుకు కూడా తీసుకెళ్తారట. ఐస్ క్రీములు కొనిస్తారట. జైంట్ వీల్ కూడా ఎక్కిస్తారట నేను వెళ్తాను అమ్మా" అంటూ ప్రణయ్ స్కూల్లో చెప్పిన విశేషాలన్నీ సంతోషంగా చెప్పసాగాడు.

"వద్దులే కన్నా! నీకు అక్కడ స్నానం ఎవరు చేయిస్తారు? అన్న%శీ% కలిపి ముద్దలెవరు పెడతారు? ఐస్ క్రీములు నేనిక్కడే కొనిస్తానులే. మనూరికి ఎగ్జిబిషన్ వచ్చినపుడు జైంట్ వీల్ కూడా ఎక్కిస్తాను. నీ కోసం ఈ రోజు గులాబ్ జామ్ చేశాను. పెడతాను ఉండు" అంటూ ప్రణయ్ ముద్దు చేస్తూ వంటింట్లో నుంచి గులాబ్ జామ్ తెచ్చిచ్చింది సమత

'హై గులాబ్ జామ్ చేశావా అమ్మా' అని సంతోషంగా గబగబా తింటున్నాడు. తింటూ తింటూ ప్రణయ్ "అమ్మా సముద్రం దగ్గరకు తీసుకెళ్తారట. బాగా సరదాగా ఊటుందట. నేనింత వరకూ చూడలేదు కదమ్మా" అంటూ ఉత్సాహంగా చెప్పుకుపోతున్నాడు.

చిన్నపిల్లల్ని సముద్రం దగ్గరకు తీసుకెళ్ళడం ఏమిటి జరగరానిది జరిగితే ఏం చేసారు. కొద్దిగా వయసు ఎక్కువుంటే కొంచెమైనా జాగ్రతగా ఉ%శీ%టారు. మరీ చిన్నపిల్లల్ని తీసుకెళ్ళాలని ఆలోచిస్తున్నారు. ప్రణయ్ కు నచ్చ చెప్పాలని చూసినా కూడా లాభం లేకుండా పోతున్నది. స్కూల్లో పిల్లల్ని రెచ్చగొట్టి పంపిస్తున్నారు. రేపు ఖచ్చితంగా స్కూలుకు వెళ్ళాలి అనుకున్నది.

వినయ్ ఆఫీసు నుంచి వస్తూనే "సమతా నీకో విషయం చెప్తా" అంటూ పిలిచాడు. మొన్న వుడ్ స్కూలు వాళ్ళు ఇలాగే వైజాగ్ పిల్లల్ని తీసుకెళ్లారట. అక్కడ ఒక పిల్లవాడు సముద్రంలో జారి పడిపోయాడట. ఉదయం స్కూలు దగ్గర పిల్లల తల్లిదండ్రులు గొడవ పెడుతున్నారు. పాపం ఒకటో తరగతి పిల్లాడట. నీళ్ళలో నుంచి బయటకు తీసేసరికే ప్రాణం పోయిందట అంటూ ఆవేదనతో చేప్తున్నాడు వినయ్. సమత ఈ మాటలు వింటూనేకన్నీళ్ళు పెట్టెసింది.

ఎందుకంటే వీళ్ళు పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. బయట ఎన్నో ప్రమాదాలు పొంచి ఉంటున్నాయి. బోర్ బావులు, రోడ్డు ప్రమాదాలు, మ్యాన్ హోల్స్, నీళ్ళ కుంటలు వంటివైనాప్రాణాలు తీసున్నాయి. తల్లిదండ్రులు లేకుండా వాళ్ళు జాగ్రత్తలు ఏం తీసుకుంటారు? సమత బాధగా అన్నది.

"రేపు స్కూలు కెళ్ళి మాట్లాడిరా. స్కూళ్ళలో ఇలా పిల్లల్ని బెదిరించవద్దు అని గట్టిగా చెప్పు . లెద%శీ%టే సూలు మార్చేద్దాం" అన్నాడు వినయ్

సమత స్కూల్లో ప్రిన్సిపాల్ రూమ్ లో కూర్చుని ఉంది సమత చెప్తున్నది వింటూన్నట్లు అనిపించినా ఆమె ధోరణిలో మార్పులేదు. "పిల్లల్ని బెదిరించకపోతే తల్లి దండ్రులు ఎక్స్ కర్షన్ కు ఎందుకు పంపిస్తారు అందుకే అలా చెప్పాము" అని సమర్థించుకుంటున్నదే గానీ అందులో తప్పు ఆమెకి అర్థం కావటం లేదు. అర్థం కావటం లేదు అనటం కరెక్ట్ కాదు అర్థం కానట్లు నటిస్తున్నది అంతే.

సమతకు విషయం అర్థమయింది ఈ మనుషులు, ఈ స్కూళ్లు మారరు. నేనే ఈ స్కూలు నుంచి పిల్లవాడిని మార్చటం కరెక్ట్. వేరే స్కూలులో వేయాలని నిర్ణయించుకున్నది అర్థం కాని మూరు?లతో ఎంత వాదించినా వృథా అనిపించి వెనుదిరిగి వెళ్ళిపోయింది.,

– డా.కందేపి రాణీ ప్రసాద్



నేటి కథ

కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నర సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను సబ్ స్క్రయిబ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

## కళ్ళని -కల్లు శిరీష-షిరీష వేళ-వేల

కమ్మని తెలుగులో కొత్తగా
మొలకెత్తిన కొన్ని
కంటకములు అనదగ్గవి !
అవే నేటి తరం పోకడ!

శ, ష, స అనే అక్షరాలు
ఎలా పలకాలో తెలియని
కొందరు దీనిని గమనిస్తారని
ఆశ.

యద్యపి బహునాధీషే
తథాపి పఠ పుత్ర!
వ్యాకరణమ్1
స్వజనః శ్వజనో మా భూత్
సకలం శకలం సకృత్ శకృత్
11

భావం: నాయనా! నీవు
ఎక్కువ చదవకపోయినా
పర్వాలేదు,
వ్యాకరణం మాత్రం
నేర్చుకో.
ఎందుకంటే స్వజన అనగా
(మన వాళ్ళు)
అదే శబ్దాన్ని శ్వజన అంటే
(కుక్కలు) అనకుండా.
సకలం అనగా (సర్వం) అదే
శబ్దాన్ని శకలం అంటే
(ముక్కలు)
అని పలకకుండా,
సకృత్ అనగా (ఒకసారి)
అదే శబ్దాన్ని శకృత్ అంటే
(మలము) అని పలకకుండా
ఉండడానికే కాక
తదితర పదాలను కూడా
సక్రమముగా పలకడానికి
ఉపయోగపడుతుంది ১ అని
ఒక తండ్రి తన కుమారునికి
చెబుతున్నాడు.

నాగరిక ప్రపంచం –
కళ్ళని –కల్లు
శిరీష–షిరీష
వేళ–వేల
కళ–కల
పళ్ళు–పల్లు

జ్ఞానం–గ్నానం
కాళ్ళు–కాల్లు

ఇంకా ఎన్నెన్నో.....అపస్వర
శబ్దాలు.....వినలేని
అపస్వరాలు..ముఖ్యంగా
టీవీల వల్ల..

విదేశాలలో ఉన్న తెలుగు
వారు..
చక్కటి భాషా ప్రావీణ్యతతో
రాణిస్తున్నారు..
కొంతమంది తెలుగువారే..

సగం తెలుగు –సగం
అంగ్లము మాట్లాడడంలో
మాతృభాషకు ఇచ్చే విలువలు
వారికే తెలియాలి

వ్యాకరణం తెలియనివారు ఏ
అక్షరం ఎలా ఉచ్ఛరించాలో
తెలుసుకోలేరు.
ఉచ్ఛారణ సరిగా లేకపోతే
వారు తలంచిన అర్థం
రాకపోగా విరుద్ధార్థం
వస్తుంది – అని భావం.

అందుకనే, వ్యాకరణ సిద్ధి
ఉంటేనే,వాక్ సుద్ధి వస్తుంది.
మన నాలుక శుభ్ర
పడుతుంది.
వాగ్దేవి కరుణా ప్రవాహం
అపారంగా లభ్యమవుతుంది.

అందుకేనేమో పవన సుతుడు
శ్రీ హనుమ ,
శ్రీ సూర్య నారాయణుని
సన్నిధి లో సకల విద్యలు
నేర్చుకొని ,నవ వ్యాకరణ
విద్యను అభ్యాసానికి
వివాహముచేసుకొని
(వివాహితుడే అర్హుడు కనుక)
నవ వ్యాకరణ పండితుడై,
భవిష్యత్
బ్రహ్మ గా ప్రకటించ
బడ్డాడు.

మాతృభాషలో మాధుర్యాన్ని
నింపండి
తెలుగు వారికి
పురాణగ్రంధమైన పెద్ద
బాలశిక్ష దొరకటం మహా
పుణ్య ఫలం..
ఆ మహా గ్రంథం చదివిన
పెద్దలు,పిల్లలూ మహా
జ్ఞానులవుతారు.
అందులో వ్యాకరణ సంపద
అపారంగా లభిస్తుంది..
తప్పక
చదవండి..భావితరాలకు
మన జ్ఞాన సంపదను
తరలించండి..
దేశ భాషలందు తెలుగు లెస్స
అని నిరూపించండి
మన తెలుగు భాషను
పూజిద్దాం.

(సేకరించి పంపినవారు:
మన లొయోల సభ్యులు)
సాహిత్యం – హేతుబద్ధమైన,
వివేకవంతమైన,
జ్ఞానోదయమైన ముఖ
పుస్తక పుట లో ఎస్. పి.
నిమ్మగడ్డ వారు పెట్టారు.

# కాశ్మీర్‌లో రాజకీయ డ్రామాలను కట్టిపెట్టాలి

## పాక్ దుశ్చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## వలస వెళ్లిన పండిట్లకు భరోసా కల్పించాలి

న్యూఢిల్లీ, (ప్రజామంటలు): బిజెపిని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా అక్కడి నేతలు ఇంతకాలం చేసిన రాజకీయ డ్రామాలకు తెరపడడం లేదు. ఎందుకంటే 370 ముసుగులో రాచరికం అనుభవించిన నేతలు ఇప్పుడు అక్కడ ప్రజలు స్వేఛా వాయువులు పీల్చుకోవడం జీర్ణించుకోవడం లేదు. అందరు కాకున్నా కొందరికి ఈ చర్య గిట్టుబాటు కాని వ్యవహారంగా కూడా ఉంది. అలాగే ఏకపక్ష రాజకీయం లేకుండా చేసింది. కేంద్రం తీసుకుంటున్న శాంతి చర్యలకు ఇంతకాలం మెహబూబా ముఫ్తీ కూడా గండికొట్టారు. పూర్తి పాక్ అనుకూల విధానాలను నరనరాన జీర్ణించుకున్న హురియత్ నేతలు కాశ్మీర్‌లో శాంతి స్థాపనకు కేంద్రం చేసిన యత్నాలను ఆదినుంచీ గండికొట్టారు.అక్కడ 370 ఆర్టికల్‌ను అడ్డం పెట్టుకుని ఇంతకాలం హురియత్ నేతలకు తోడు మెహబూబా ముఫ్తీ, అబ్దుల్లాలు పాక్‌తో కలసి దేశ విద్రోహ చర్యలకు పాల్పడుతూ వచ్చారు. ప్రజలను రెచ్చగొడుతూ యువతను పక్కదారి పట్టించారు. అక్కడి ముఫ్తీలు,అబ్దుల్లాలే ఒక్కరే కాశ్మీర్ ప్రజలు కాదని గుర్తుంచుకోవాలి. 370 రద్దుతో హురియత్ నేతలకు స్థానం లేకుండ పోయింది. అలాగే అక్కడి నుంచి తరిమివేయబడ్డ వేలాది కాశ్మీర్ పండిట్లతో కూడా సమస్యలు చర్చించడం ద్వారా వారిలో ధైర్యం కల్పించాలి. కాశ్మీర్‌లో అసలు జరుగుతున్నదేమిటో ప్రపంచానికి తెలిసింది. నిజానికి పండింట్లను ముందుగా వారిని తమ స్వస్థలాలకు పంపి రక్షణ కల్పించాలి. కనీస మర్యాద, గౌరవం లేకుండా తామేదో ఇతర దేశస్థుల మాదిరిగా ఇంతకాలం నేతలు వ్యవహరిస్తూ వచ్చారు. ఇంతకాలం వారి పెదధోరణికి నిదర్శనంగా గుర్తుంచుకోవాలి. విచ్ఛిన్నకర ధోరణితో కాశ్మీర్‌లో మరింత ఆజ్యం పోస్తూ వచ్చారు. వారంతా కావాలని పాక్ కొమ్ముకాస్తూ భారత్‌లో వేర్పాటు వాద కార్యకలాపాలకు మద్దతు పలికారు. వీరంతా తాము అనుకున్న రీతిలో కాశ్మీర్ నడవాలని అనుకున్నారు. పాక్ వీరికి భారత్ వ్యతిరేక ఉగ్రవాదాన్ని నూరిపోస్తోంది. 370 ఆర్టికల్ కాశ్మీర్ అభివృద్ధికి అడ్డుగా నిలవడమే గాకుండా కాశ్మీరీ పండింట్లకు చోటులేకుండా చేసింది. దీనిరద్దుతో ఇప్పుడు పండిట్లు తమ స్వస్థలాలకు చేరుకునే అవకాశం

వచ్చింది. అలాగే మెల్లగా ఇక్కడినుంచి తరలి వెళ్లిన వారు కూడా వచ్చేస్తున్నారు. ఇది జీర్ణించుకోలేని ఉగ్రమూకలు పండిట్లను మళ్లీ లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడుతున్నారు. ముందు పండిట్లను కాశ్మీర్‌లో స్వేచ్ఛగా జీవించే చర్యలు తీసుకోవాలి. అలా చేస్తేనే కాశ్మీర్ అందరిదన్న భావన ఉంటుంది. కాశ్మీరీ పండిట్లను జాడ లేకుండా తరిమేసినా గత ప్రభుత్వాలు ఏనాడూ అక్కడ నివారణ చర్యలు తీసుకుని అక్కడి ప్రజలను భారత్‌తో మమేకం చేయలేకపోయింది. రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి విషయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ వచ్చాయి. బిజెపి కఠినంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించడంలో చొరవ తీసుకున్న దానిని విఫలం చేశారు. పాక్ పాలకులతో స్నేహం పెంచుకోవడం ద్వారా తీవ్రవాద గ్రూపులు కాశ్మీర్‌ను నిత్యం కల్లోల క్షేత్రంగా రగిలిస్తూనే ఉన్నారు. అందువల్ల ముందుగా కాశ్మీర్ నుంచి తరిమివేయబడ్డ పండిట్లను ఇతర ప్రాంత ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అలా చికిత్సకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే మిగతా వర్గాల ప్రజలు కూడా విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం కొంత కఠిన వైఖరినే కేంద్రం అవలంబించాలి. ఇక్కడ శాంతి కోసం చేసే ప్రతి ప్రయత్నాన్నీ ఇక్కడ తీవ్రవాదులు ఎగదోస్తూ చిచ్చు రేపుతున్నారు. రాజకీయ లబ్ధికి వీటిని ఉపయోగించుకుంటున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా వ్యూహాలు ఉండాలి. నరేంద్రమోదీ ప్రభుత్వం కాశ్మీర్ సమస్య, కాశ్మీర్ పట్ల వివేకవంతమైన వైఖరితో ముందుకు వెళ్లడం స్వాగతించాలి. ప్రధాని మోడీ ప్రయత్నాలు ఫలించాలంటే ప్రతిపక్షం కూడా ఆయనకు బాసటగా ఉండాలి. అయితే పక్కలో బల్లెంలా ఉన్న పాక్ పాలకులు కాశ్మీర్‌లో ఆజ్యం పోస్తూ ఉగ్రవాదులను ఎగదోస్తున్నారు. భారత్‌లో అలజడి సృష్టించేందుకు పాక్ చేస్తున్న ప్రయత్నాలు ఈ నాటివి కాదు. భారత్ నుంచి విడివడ్డ నాటి నుంచి అంటే 1947 నుంచి కుట్రలు పన్నుతూనే ఉంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి తీవ్రవాదులను దేశం దాటించాలని అక్కడి సైన్యం చూస్తోంది. సరిహద్దుల్లో తీవ్రవాదలును చొప్పించేందుకు సిద్దంగా ఉన్న పాక్ సైన్యం కాల్పుల ద్వారా తరచూ దృష్టి మరల్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దులో పాకిస్థాన్ పదేపదే కాల్పులకు తెగబడుతున్న తీరు దాని కుత్సిత బుద్ధికి నిదర్శనంగా చెప్పుకోవాలి. పాక్‌కు మాటలతో సమాధానం చెప్పలేమని గతానుభవాలను బట్టి తెలుసుకోవాలి. పాక్‌లో అంతర్గ సంక్షోభాలు వచ్చినప్పుడల్లా ఇలా భార్‌తపైకి దాడులకు దిగుతారు. పాకిస్తాన్ ప్రజలను రెచ్చగొట్టేందుకే కాశ్మీర్ విషయంలో ఎప్పుడూ వివాదం సృష్టిస్తూనే ఉంటారు. ఆక్రమిత కాశ్మీర్ ఇప్పటికీ ఈ సమస్య రాజుకుంటూనే ఉంది. దౌత్య పరంగా తప్పటడుగుల వేయడంతో భారత్‌కు తిప్పలు తప్పలేదు. ఇప్పటికైనా మోడీ దీని పరిష్కారాన్ని చేతల్లోకి తీసుకోవడం ద్వారా శాశ్వత పరిష్కారానికి తెగువ చూపారు.

# రాజకీయాలకూ ఓ హద్దు ఉండాల్సిందే !

న్యూఢిల్లీ, (ప్రజామంటలు): రాజకీయాల్లో అధికారమే అంతిమ లక్ష్యంగా రాజకీయ పార్టీలు అన్నీ పని చేస్తున్నాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. విభిన్నంగా ఎదిగిన బిజెపి కూడా ఇప్పుడు అధికారమే లక్ష్యంగా పనిచేస్తోంది. అన్నా హజారే మద్దతులో అవినీతి వ్యతిరేకతే అంశంగా రాజకీయాల్లో అడుగు పెట్టిన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ కూడా తన మూలాలను మరచిపోయారు. అవినీతి కాంగ్రెస్ అంటూ విమర్శించిన కేజ్రీవాల్ ఇప్పుడు అదే కూటమి లో చేరిపోవడమే గాకుండా...ఇండియా కూటమి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు. అంతేకాదు లిక్కర్ కేసులో జైలుకు వెళ్లారు. కేజ్రీవాల్ చర్యలను ఇప్పుడు సామాజికవేత్త అన్నాహజారే కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అవినీతికి అంటకాగే వారిని పాలన నుంచి దూరం పెట్టాలని పిలుపు నిచ్చారు. అయినా కేజ్రీవాల్ తన పద్ధతిని మార్చుకోలేదు. తన సిద్ధాంతానికి విరుద్ధంగా అవినీతి పార్టీలతో జతకట్టారు. ఆయన సిఎం కావడానికి ఉపయోగపడ్డ అవినీతి రహిత విధానాలను పక్కన పెట్టారు. మోడీని ఢీకొట్టాలి..ప్రధాని పదవిని చేపట్టాలన్న దుర్మార్గపు ఆలోచనతో అవినీతి ఊబిలో ఇరుక్కుపోయారు. లిక్కర్ కేసులో పీకల్లోతు కూరుకుపోయి..తీహార్ జైలుకు వెల్లారు. అంతకుముందు ఇడి



విచారణను కూడా ధిక్కరించారు. అయితే మోడీ ఎప్పటినుంచో కేజ్రీవాల్‌ను బొక్కలేయడానికి చూస్తున్నారు. ఎక్కడ దొరుకుతారా అని చూస్తున్నారు. ఇక లిక్కర్ కేసులో దొరకడం ఆలస్యం ఇడిని ప్రయోగించి బొక్కలో వేయించారు. ఎన్నికల్లో ఎక్కడా ప్రచారం చేయకుండా పోయిన తరుణంలో సుప్రీం దయతో కేజ్రీవాల్ బయటకు వచ్చారు. జూన్ 1న తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. ఇదంతా పూర్వ నేపథ్యం. ఇప్పుడు

## సుప్రీం నిర్ణయాన్ని తప్ప పట్టడం దారుణం

## న్యాయవ్యవస్థను రాజకీయాల్లోకి లాగరాదు

## కేజ్రీవాల్‌కు బెయిల్‌పై షా వ్యాఖ్యలు అనుచితం

తాజాగా కొన్ని ఘటనలు చోటుచేసు కున్నాయి. కేజ్రీవాల్ జైలు నుంచి వచ్చాక ..ఓ కామెంట్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇక తాను జూన్1న తిరిగి జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని ప్రకటించారు. దీనిని తాజాగా ఇడి కూడా సుప్రీంలో సవాల్ చేసింది. అయితే ఈ వ్యాఖ్యలను పట్టించుకోబోమని కూడా సుప్రీం తేల్చింది. తాము అన్నీ ఆలోచించే బెయిల్ ఇచ్చామని చెప్పింది. ఇదే విషయంలో కేంద్ర హోంమత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు కూడా ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. ఒకప్పుడు గుజరాత్‌లో మంత్రిగా ఉన్న వ్యక్తి మోడీతో కలసి దేశంలో ఇప్పుడు చక్రం తిప్పుతున్నారు. హోంమంత్రిగా ఉన్న అమిత్ షా కేజ్రీవాల్ విషయంలో చేసిన వ్యాఖ్యలను సుప్రీం కూడా తప్పుపట్టేలా వ్యాఖ్యలు చేసింది. అధికారం, పార్టీ బలం చూసుకొని షా అదుపు లేకుండా మాట్లాడడం విస్మయానికి గురిచేస్తోంది. కేంద్రంలో బాధ్యత గల పదవిలో ఉంటూ దేశ ప్రధానికి కుడి భుజంగా పేరున్న అమిత్ షా ఏకంగా సుప్రీం కోర్టు ఆదేశాలు, తీర్పునే ప్రశ్నించే విధంగా మాట్లాడడం పట్ల న్యాయరంగ నిపుణులు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలపై అమిత్ షా అడ్డగోలుగా వ్యాఖ్యలు చేయడం ఆయన అధికార అహానికి నిదర్శనంగా ఉందనే వ్యాఖ్యలూ వెల్లువెత్తుతున్నాయి.